క్లుప్తంగా

మొరాయించిన రైల్వే గేట్



ఇందల్వాయి: మండల కేంద్రమైన ఇందల్వాయిలో వేసి ఉన్న రైల్వే గేటు ఓపెన్ కాకుండా ఆదివారం మధ్యాహ్నం మొరాయించింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైలు వెళ్లిన 15 నిమిషాల వరకు గేటు ఓపెన్ కాకపోవడంతో చేసేది ఏమీలేక ప్రత్యామ్నాయం కోసం రైల్వే సిబ్బంది చేతులతో గేట్లను ఎత్తి ట్రాఫిక్ సమస్యను తొలగించారు.

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలికి సన్మానం



సుభాష్‌నగర్: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి ఆమెను కలిసిన వారిలో ఉన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి



నిజామాబాద్‌నాగారం: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు చెందిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రూప్‌సింగ్ సూచించారు. ఆదివారం నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మీ, రాష్ట్ర నాయకులు నర్సింహులు, నారాయణ, లక్ష్మణ్, అంజనేయులు, ఆనంద్, శంకర్, శివరాం, రమేష్, ప్రకాష్, సునీల్,బాను తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి



ఖలీల్‌వాడీ: భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 33,500 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి.సాయిలు, నాయకులు మీనయ్య, జెల్ల మురళి, రాజు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం



నిజామాబాద్ సిటీ: తెలంగాణ విద్యార్థి పరిషత్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కల్యాణ్ ఆధ్వర్యంలో సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సజ్జనం భానుచందర్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి అఖిల్, కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి అనిరుద్రాజ్, సాంఘిక సంక్షేమ హాస్టల్ ఇన్‌చార్జి ఎర్ర ప్రవీణ్, కార్యకర్తలు వినయ్, సాయి, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

నిజామాబాద్‌నాగారం: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఉద్యమం చేపడతామని రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

నూతన కమిటీ ఏర్పాటు

రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడిగా పెంటొల్ల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సల్లగారి అనిల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొయ్యాడ సంజీవ్‌ను నియమించారు.

యజ్ఞంతో ప్రపంచ శాంతి

- ఘనంగా నారసింహ అష్టోత్తర మహాయజ్ఞం
- పూర్ణాహుతిలో పాల్గొన్న త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి
- యజ్ఞాన్ని వీక్షించిన వేలాది భక్తులు



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



భక్తులకు ప్రవచనాలు వినిపిస్తున్న త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

నిజామాబాద్ సిటీ: లోక కల్యాణం కోసం నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ అష్టోత్తర శత కుండాత్మక ఏకాహ్నిక మహాయజ్ఞం ఆదివారం నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక న్యాల్‌కల్ రోడ్డు పట్టణ మున్నూర్‌కాపు సంఘంలో ఆదివారం కందాలై నరసింహ మూర్తి (నాని పంతులు) ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన నారసింహ అష్టోత్తర శత ఏకాహ్నిక మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పూర్ణాహుతి చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ పురుషోత్తమ మాసమైన అధిక మాసంలో లోక కల్యాణం కొరకు మహా సుదర్శన నారసింహ యజ్ఞం అత్యంత పవిత్రమైందన్నారు. దీనివల్ల ఒక నిర్దిష్ట పనిలో విజయం సాధించడానికి దుష్ప్రభావాల నుంచి రక్షణ లభిస్తుందన్నారు. యజ్ఞ యాగాదులతో ప్రపంచశాంతితో పాటు మానవ జీవన శైలిపై ప్రభావాన్ని చూపి అందరికి దైవచింతన మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. యజ్ఞంలో పాల్గొన్న వారికి ఆ భగవంతుని కృప కటాక్షాలు సిద్ధిస్తాయన్నారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయంలో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రాధాన్యతను వివరించారు.

అంగరంగ వైభవంగా కల్యాణం

శ్రీ సుదర్శన అష్టోత్తర మహాయజ్ఞం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని, లక్ష్మీ నరసింహస్వామి, సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నప్రసాదంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో గంగోత్రి మఠంకు చెందిన స్వామిజీ, ధీనబంధు బద్రీనాద్ జీయర్ స్వామి, కిషోర్ స్వామి, గో సేవ రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారులు

- నాసిరకం పనులతో కొన్ని రోజులకే రోడ్లపై గుంతలు



నగరంలోని హైదరాబాద్ వెళ్లే రోడ్డు దుస్థితి

నిజామాబాద్‌నాగారం: నగరంలో రోడ్లు అధ్వానంగా మారాయి. నాసిరకంగా పనులు చేపట్టడం వల్లే కొన్ని రోజులకే రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పాదచారులు సైతం ఇక్కట్లు పడుతున్నారు. ప్రధాన రహదారులే కాకుండా గల్లీ రోడ్లు సైతం అధ్వానంగా ఉన్నా పాలకవర్గం పట్టించుకోవడం లేదు. నగరంలోని కంఠేశ్వర్, ఎన్టీఆర్ చౌరస్తా, వినాయక్‌నగర్, వర్ని రోడ్, హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారుల్లో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. పనులు నాసిరకంగా చేపడుతున్నా అడిగేవారు కరువయ్యారు. పర్యవేక్షించాల్సిన వారే కమీషన్లకు కక్కుర్తి పడి చేతులు దులుపుకుంటున్నారు. రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు. అధ్వానంగా మారిన రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

చలో కలెక్టరేట్‌కు తరలిరండి





డిచ్‌పల్లిలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు, మోపాల్‌లో..

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): గ్రామ పంచాయతీ కార్మికులు, కారోబార్ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేపట్టిన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని ప్రజా పంథా సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రపు సాయాగౌడ్, రూరల్ ఇన్‌ఛార్జి సాయిబాబా, మండల కార్యదర్శి దండు గంగమల్లు కోరారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ధర్మానంద్, శ్రీనివాస్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కార్మికులు 25 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని పంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులు గంగాధర్, భారతి ఆవేదన వ్యక్తం చేశారు. డిచ్‌పల్లిలో కార్మికుల చేపట్టిన సమ్మెకు వారు మద్దతు తెలిపారు.

సుభాష్‌నగర్: కార్మికులు, కారోబార్లను రెగ్యులర్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్స్, సిబ్బంది యూనియన్ నాయకులు ఆదివారం కరీంనగర్‌లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, పౌరసరఫరాలశాఖ, బీసీ వెల్ఫేర్‌శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్, ప్రధానకార్యదర్శి బింగి గణేష్, ఉపాధ్యక్షుడు చిలుక మారుతి, సంయుక్త కార్యదర్శి సాయన్న, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి ప్రతీక జానపదాలు



దాశరథి పురస్కార గ్రహీత నటేశ్వర శర్మ దంపతులను సన్మానిస్తున్న కుమార శర్మ

నిజామాబాద్ సిటీ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలు జానపదాలని ప్రముఖ కవి, దాశరథి పురస్కార గ్రహీత అయాచితం నటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు గీత భవనంలో శ్రీపాద సాహితీ కళాపీఠం, స్వర సౌరభం ఆధ్వర్యంలో దాశరథి, సినారె సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయాచితం నటేశ్వర స్వామి మాట్లాడుతూ 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం ఇందూరు ఖిల్లా జైలు నుంచి ఆరంభమైందన్నారు. సినారె తెలుగు పాటల పూలతోట అని కొనియాడారు. కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీపాద కుమార శర్మ మాట్లాడుతూ తెలంగాణకు సాహిత్య సాంస్కృతిక స్వరాభిషేకం చేసిన దాశరథి, సినారె రెండు కళ్లు అని కొనియాడారు. ఈ సందర్భంగా అయాచితం నటేశ్వర స్వామి, ఇందూరు సినారె, సభ సామ్రాట్ వీపీ చందన్‌రావుకు జీవన సాఫల్య పురస్కారం అందజేసి శాలువతో సన్మానించారు. దాశరథి రచించిన పలు చిత్రాలలోని పాటలను వేముల శేఖర్, విజయ లక్ష్మీ, సముద్రాల రాములు ఆలపించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ అనిల్ కుమార్, అయాచితం నాగరాజ శర్మ, జనగామ చంద్రశేఖరశర్మ, త్రివేణి, శారద హనుమండ్లు, గణపతి అశోక శర్మ, దారం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యం



నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యపపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్సీ ఏ.వి.ఎస్.రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని బస్వాగార్డెన్‌లో తపస్ (తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం) ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుతానికి పోలింగ్ మేనేజ్‌మెంట్‌పై ఉన్న శ్రద్ధ విద్యపై చూపడం లేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో, పోస్టులను భర్తీ గురించి పట్టించుకోవడం శోచనీయం అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతురావ్ మాట్లాడుతు టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు ఉత్తమ టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకట్, కృష్ణవేణి, రామకృష్ణారెడ్డి, సుదర్శన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'మన్ కీ బాత్'ను వీక్షించిన బీజేపీ నేతలు



సుభాష్‌నగర్: ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వినాయక్‌నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు వీక్షించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. పేదల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మోదీ ప్రసంగిస్తారని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని ముందుకు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుక్క మధు, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, పంచరెడ్డి లావణ్య, బంటు రాము, ఇప్పకాయల కిషోర్, నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి, కుమార్, పవన్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అపారనష్టం జరిగింది



డిచ్‌పల్లి: వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రాంతలను పరిశీలించేందుకు వచ్చిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు ఆదివారం డిచ్‌పల్లి నాగ్‌పూర్ గేటు వద్ద బీజేపీ రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్ స్వాగతం పలికారు. వర్షాలకు రూరల్ నియోజకవర్గంలో అపార నష్టం జరిగిందని ఆయన వివరించారు. ఎంపీపీ గద్దె భూమన్న, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మండల నాయకులు పానుగంటి సతీష్ రెడ్డి, రంజిత్‌రెడ్డి, అరవింద్, వినోద్ పాల్గొన్నారు.

మీడియాపై ఆంక్షలు విధించడం తగదు



ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు



తెయూలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: విద్యా సంస్థల్లోకి మీడియాతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు వెళ్లకూడదని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం జీవో జారీ చేయడం దుర్మార్గం అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం ఆధ్వర్యంలో నగరంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

తెయూ(డిచ్‌పల్లి): ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెయూలో ఎస్‌ఎఫ్‌ఐ తెయూ కార్యదర్శి కొమిరె శ్రీశైలం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. విద్యా సంస్థల్లో సమస్యలు బయటకు రాకుండా చేసేందుకే ఇలాంటి జీవోలు ఇచ్చిందని ధ్వజమెత్తారు. ఎస్‌ఎఫ్‌ఐ తెయూ అధ్యక్షుడు లవిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షులు సాయిప్రసాద్, సహాయ కార్యదర్శులు దినేష్, చిత్రు, వెంకటేష్, ప్రవీణ్, యాకన్న, శ్రీకాంత్, చరణ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో గో సేవ



నిజామాబాద్ సిటీ: నగరంలోని లలితా దేవి ఆశ్రమంలో ఆదివారం ఇందూరు గో సేవా సమితి ఆధ్వర్యంలో గో సేవా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు వేలేటి పశుపతి శర్మ మాట్లాడుతూ గోమాత ఆశీర్వాదం వల్ల సకల దేవతల ఆశీర్వాదం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో లలితాదేవి ఆశ్రమాలయ అర్చకులు రాజేందర్ శర్మ మాట్లాడుతూ పురుషోత్తమ మాసంలో దానధర్మాలు చేయడం శ్రేష్ఠం అన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



జక్రాన్‌పల్లి: మండలంలోని గన్యాతండాలో ఆదివారం తీజ్ వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లి తండాలో తీజ్ వేడుకలను గిరిజనులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తీజ్ బుట్టలను ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు.

దళితుల అభ్యున్నతికి కృషి



నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో దళితుల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మోపాల్‌కు చెందిన రెండు ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు రూ.50 లక్షల నిధుల మంజూరు పత్రాన్ని సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, రైతుసమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచి క్యాతం రవి, ఎంపీటీసీ ముత్యం, నాయకులు నరేష్, సతీష్‌రెడ్డి, సవీన్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భూమయ్య, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని బర్దిపూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.7.50 లక్షలు, ధర్పల్లి మండలం వాడిలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కోసం రూ.7.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆయా కుల సంఘ నేతలకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిధులు మంజూరు పత్రాన్ని అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	77,700
22 క్యారెట్స్	56,332	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సింగ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	140	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	10	20	ఆలుగడ్డ	18	30
జిర్నికాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.20, 10.20
స్క్రీన్-2	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ) -1.10, 4.25, 10.40; స్లిమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు) - 10.40; బేబి-2023 (తెలుగు) -7.35
స్క్రీన్-3	బేబి-2023 (తెలుగు) - 1.20; ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) - 4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు)-11.00,1.55,4.50, 7.45,10.40
స్క్రీన్-2	బ్రో(తెలుగు)-10.00 12.55 3.50 6.45 9.40
స్క్రీన్-3	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50; బార్బీ(ఇంగ్లీష్)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10 6.30; ఓపెన్ హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	స్లిమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి

సంక్షిప్తం

ఎమ్మెల్యేకు ఆహ్వానం

సిరికొండ: మండలంలోని గడుకోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు హాజరు కావాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ నగరంలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించినట్లు నవయువ యూత్ సభ్యులు కట్ట సురేష్, శ్రీనివాస్, సుభాష్, సురేందర్, రాజగోపాల్ తెలిపారు.

ఆర్థిక సహాయం

సిరికొండ: మండలంలోని కొండాపూర్‌లో చెరువులో పడి మృతి చెందిన తూమ్ సుదర్శన్ కుటుంబ సభ్యులను హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. ముగ్గురు పిల్లల చదువు కోసం సహకరిస్తామని తెలిపారు. సర్పంచ్ రమేష్, ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, గంగాధర్, వినోద్, రవి, రాజేందర్, జీవన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీడీసీ సభ్యులు

ధర్పల్లి: నూతనంగా ఎన్నికైన ధర్పల్లి వీడీసీ సభ్యులు, నాయకులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు వీడీసీ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.

గ్రామ దేవతలకు పూజలు

ధర్పల్లి: మండలంలోని దుబ్బాకలో వీడీసీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు వీడీసీ చైర్మన్ కోతి శేఖర్ రెడ్డి తెలిపారు.

ఉచిత ఆరోగ్య పరీక్షలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని యెండల టవర్‌లో ట్రైడ్ డయాగ్నోసిస్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానికులకు ఆదివారం ఉచితంగా రక్త పరీక్ష, బీపీ, థైరాయిడ్ తదితర నిర్ధారణ పరీక్షలు చేశారు. డయాగ్నోసిస్ ఇన్‌చార్జి సుభాష్ మాట్లాడుతు ప్రతి మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వాకింగ్, వ్యాయామం యోగ వంటి ప్రక్రియలను ఖచ్చితంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సుభాష్, విజ్ఞాన్, మహేష్, తేజ, ఇన్‌చార్జి గంగాధర్‌లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా నియామకం

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ కన్వీనర్‌గా మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన చిన్నోళ్ల అదరంగి భూమయ్యను నియమిస్తూ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనకు ఎమ్మెల్యే నియామకపత్రాన్ని అందజేశారు.

మణిపూర్ ఘటనపై ర్యాలీ

నిజామాబాద్ సిటీ: మణిపూర్ హింసలను ఖండిస్తూ ఆదివారం నగరంలో తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ పిలుపు మేరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్ జెండా ఊపి ప్రారంభించగా, ర్యాలీ నిజామాబాద్ సీఎస్‌ఐ చర్చి నుంచి జిల్లా పరిషత్, నిర్మలా హృదయ స్కూల్, తెలంగాణ తల్లి ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూలు, రైతు బజార్, దుబ్బా మీదుగా న్యూ కలెక్టరేట్ వరకు సాగింది. కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ జాన్సన్, ప్రధాన కార్యదర్శి రెవ వి జెకర్య ఆనంద్, కోశాధికారి జి ఎలీషా, వైస్ ప్రెసిడెంట్ సామ్యూల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ డానియల్, అహరోన్, జాన్ సామ్యూల్, పురుషోత్తం, అబ్రహం పేరస్, జోసెఫ్, సాలొమోన్ జాషువా, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్, చర్చ్ కమిటీ సభ్యులు, మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, ఏఐసీసీ నిజామాబాద్ అధ్యక్షుడు వైఆర్ డేవిడ్, జమాతే ఇస్లామిక్ సభ్యులు పాల్గొన్నారు.